క్లుప్తంగా

తాగునీటి సరఫరా కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మధిర: కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు శనివారం మధిర మున్సిపల్ కార్యాలయంలో తాగునీటి సరఫరా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీటి సరఫరాపై ఏమైనా సమస్యలు ఉంటే పట్టణ ప్రజలు మధిర మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి నంబర్ 9963386850 ను సంప్రదించాలని సూచించారు.

ఉత్సవ కమిటీ ఎన్నిక

వేంసూరు: మండలంలోని కందుకూరు గ్రామంలో కొలువుదీరియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ ఉత్సవ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఒగ్గు సత్యనారాయణరెడ్డి, సభ్యులుగా రంగపూరి కోటి రామమూర్తి, చల్లా జయలక్ష్మి, చిల్లపల్లి నాగేశ్వరరావు, జుబ్బూరు నాగేశ్వరరావు, పిల్లి సుబ్బారావు, చిల్లపల్లి సత్యనారాయణ, అల్లి సత్యనారాయణ, చిల్లపల్లి రాజేశ్వరి, పరిమి నాగేశ్వరరావు, బూరుగు విజయ్ కుమార్, తుంగ వెంకటేశ్వరరావు, కోమరవరపు జయమ్మ, తాళ్లూరి రాఘవరావు లను ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర నాయకుడు దయనంద్ అభినందించారు.

పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి

మధిర: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇవ్వాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్ రావు తెలిపారు. శనివారం స్థానిక బోడెపుడి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ మండల, పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి అర్హుల కంటే అనర్హులను ఎంపిక చేస్తూ ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురైందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు శీలం నరసింహారావు, మందా సైదులు, పడకంటి మురళి, పాపినేని రామ నరసయ్య, ఊట్ల శంకర్ రావు, షేక్ ఉద్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

వైరా: ఈ నెల 20న వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో నిర్వహించే తెలంగాణ రైతు సంఘం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు పిలుపునిచ్చారు. శనివారం వైరాలోని సీపీఐ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రా బాబు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆలయంలో ప్రతిష్ఠాపన పూజలు



ప్రతిష్ఠ విగ్రహాలకు పూజలు చేస్తున్న వేదపండితులు

సత్తుపల్లి: సత్తుపల్లిలోని ద్వారకాపురి కాలనీలో నిర్మాణం పూర్తయిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయం విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం జరగనుంది. ఈ సందర్భంగా విగ్రహాలకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు పూజల్లో పాల్గొనగా, ఆలయ కమిటీ నిర్వాహకులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, రాగాల చంద్రారెడ్డి, సోమిశెట్టి శ్రీధర్, వెంకటేశ్వరరావు, రమేష్‌రెడ్డి, రాకేష్, డి.శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళాల వెల్లువ..

సత్తుపల్లిటౌన్: ద్వారకాపురి కాలనీ శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి తుమ్మూరు రామారావు వీధికి చెందిన పగడాల రంగారావు శనివారం రూ.58,116 విరాళం అందజేశారు. అలాగే, కొల్లి వెంకటేశ్వరరావు రూ.10,116 అందించగా, ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

వేంసూరు: మండలంలోని లింగపాలెం హరిహర క్షేత్రం ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఈ వేడుకలను ఈ నెల 8 నుంచి 10 వరకు నిర్వహించనున్నారు. శనివారం హనుమాన్ చాలీసా, శివపార్వతుల కల్యాణం నిర్వహించగా.. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



‘ఆమె’కు నీరాజనం

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యా, ఉద్యోగ, పలు స్వచ్ఛంద సంస్థల రంగాల్లో రాణిస్తున్న మహిళలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేక్ కట్ చేసి.. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి మహిళా ఆర్థికంగా బలపడినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించనట్లన్నారు. అనంతరం పలు పాఠశాలల్లో బాల బాలికల తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యాన కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి, సీడీపీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్లు



వైరా: మహిళలను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు



ఏన్కూరు: మహిళలను సత్కరిస్తున్న బీజేపీ నాయకులు



మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు



కొణిజర్ల: ఎంజేపీ బాలుర గురుకులం (వైరా)లో..



పెనుబల్లి: మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు విఠల్‌రావు



చింతకాని: మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వైరా: మాట్లాడుతున్న సిస్టర్ కుమారి



సత్తుపల్లిరూరల్: సాయిస్ఫూర్తి కళాశాలలో..



బోనకల్: రావినూతలలో..



సత్తుపల్లిటౌన్: డిపోలో డీఎం రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీని సత్కరిస్తున్న కండక్టర్లు



ఎర్రుపాలెం: గురుకుల పాఠశాలలో..



తల్లాడ: కూలీని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

రాజీ మార్గమే రాజ మార్గం



మధిర: లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి శాంతిలత, తదితరులు

మధిర: పెండింగ్‌లో ఉన్న కేసుల విషయంలో రాజీమార్గమే రాజమార్గమని మహిళా న్యాయమూర్తి రాళ్లబండి శాంతిలత తెలిపారు. మధిర కోర్టులో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. మధిర కోర్టులో రికార్డు స్థాయిలో 298 కేసులు పరిష్కారం అయ్యాయి. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో మొత్తం 186 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా.. రూ.1,69,188 జరిమానా విధించారు. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో 112 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా రూ.57,250 జరిమానా విధించారు. ముందుగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లారావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం, జగన్మోహన్ రావు, మోహన్ దాస్, చావలి రామరాజు, వెంకట్రావు, కోట జ్ఞానేష్, విజయ్ కుమార్, సతీష్, గంధం శ్రీనివాసరావు, సునీత, సంధ్య, కోర్టు సిబ్బంది సత్యనారాయణ, మల్లేశ్వరరావు, శరత్, దివ్య, వినయ్, ఏపీపీ జన్ను భద్రయ్య పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో సమయం, డబ్బు ఆదా..



మాట్లాడుతున్న 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్: లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతుందని సత్తుపల్లి 6వ అదనపు జిల్లా జడ్జి మారగని శ్రీనివాస్ అన్నారు. శనివారం సత్తుపల్లి కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం పులిహోరా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె మీరాఖాసీంసాహెబ్, సివిల్‌జడ్జి ఎస్‌కె అయేషాసరినా, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.గోపాలరావు, ఏసీపి ఎ.రఘు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తేళ్లూరి ఆడమ్స్, సీడీపీఓ కనకదుర్గా, ఏజీపీ రామచంద్రారెడ్డి, సీఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ డప్పు ప్రదర్శన



ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మధిర: ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మధిర పట్టణంలో డప్పు ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన స్థానిక వైఎస్ఆర్ చౌరస్తా నుంచి రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదుగా అంబేడ్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు మాదిగలు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజా, శ్రీను, రాజారత్నం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సైలో బంకర్ బాధితులకు అండగా ఉంటాం..



మాట్లాడుతున్న భారతి

సత్తుపల్లిరూరల్: ప్రాణాలను హరిస్తున్న కిష్టారం సైలో బంకర్ బాధితులకు అండగా ఉంటామని ఐద్వా జాతీయ కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. సైలోబంకర్ బాధితుల రిలే దీక్షల శిబిరాన్ని శనివారం ఆమె సందర్శించి సంఘీభావం తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూస్తుందని, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై హింస పెట్రేగిపోతుందని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తా లక్ష్మి, ఐద్వా నాయకులు జాజిరి జ్యోతి, జాజిరి శ్రీనివాస్, అరుణ, శ్రీను, నాగమణి, రత్నమ్మ, కె.శ్రీనివాస్, చిట్టెమ్మ, నాగరత్నం పాల్గొన్నారు.

ఇంకెంత మంది బలి కావాలి ?

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి సింగరేణి ఓపెన్ కాస్టు బాంబ్లు బ్లాసింగ్, కిష్టారం సైలో బంకర్ వల్ల వచ్చే పొగ, దుమ్మూధూళి, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వచ్చే దూళితో శ్వాసకోశ, గుండెపోటు, తదితర అనారోగ్య సమస్యలతో ఇప్పటికే కిష్టారం గ్రామంలో ఎంతో మంది మృతి చెందారు. అంతే కాకుండా రేజర్ల, కొత్తూరు, ఎన్టీఆర్ కాలనీ వాసుల ప్రాణాలను బలి తీసుకునేందుకు సిద్ధంగా తయారైందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

10న వేంకటేశ్వర స్వామి కల్యాణం

వేంసూరు: మండలంలోని కందుకూరులో 500ఏళ్ల నాటి చరిత్ర కలిగిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ వేడుకలు ఈ నెల 10నుంచి 15వరకు నిర్వహించనున్నారని ఆలయ నిర్వాహకులు శనివారం తెలిపారు. 10వ తేదీన ధ్వజరోహణం, 11న స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 12న స్వామివారి కల్యాణం, 13న దివ్య రథోత్సవము, 14న దొంగల దోపోత్సవము, 15న పవళింపు సేవ నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

క్రైం కార్నర్

ట్రాక్టర్ బోల్తా, ఐదుగురికి గాయాలు

చింతకాని: చింతకాని రైల్వే అండర్ బ్రిడ్జి సమీపాన శనివారం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో జగన్నాథపురానికి చెందిన ఐదుగురు గాయపడ్డారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన నలుగురు కూలీలు పని ముగించుకుని సాయంత్రం ఇంటికి వెళ్తుండగా చింతకాని నుంచి జగన్నాధపురం వెళ్తున్న ట్రాక్టర్‌లో చింతకాని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఎక్కారు. కొంత దూరం వెళ్లాక మూలమలుపులో ఎదురుగా వచ్చిన ఆటోను తప్పించే క్రమాన ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ అలవాల వెంకటేశ్వర్లు, ట్రక్కులో ఉన్న సత్యవతి, తిరపమ్మ, చిన బోసు, వెంకటనర్సమ్మ గాయపడ్డారు. వీరిలో డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈమేరకు క్షతగాత్రులను 108లో ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వరిగడ్డి వామి దగ్ధం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లిలో శనివారం వరిగడ్డి వామి కాలిపోయింది. గ్రామానికి చెందిన ఎక్కిరాల శ్రీనివాసరావు, ఎక్కిరాల చెన్నయ్య, ఎక్కిరాల వెంకటి, వీరస్వామి వరి గడ్డి వామి వేయగా ప్రమాదవశాత్తు అంటుకున్న మంటలతో నలుగురు వరిగడ్డి వాములు కాలిపోయాయి. సుమారు 500 కట్టల గడ్డి కాలిపోగా రూ.50 వేల నష్టం జరిగిందని వాపోయారు. ఈమేరకు వైరా అగ్ని మాపక కేంద్రం సిబ్బంది చేరుకుని మంటలు వ్యాపించకుండా అదుపు చేశారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

కొణిజర్ల: రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొనగా, ఇందులో ఒక ఆటో మరో ద్విచక్రవాహనాన్ని సైతం ఢీకొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంకు చెందిన కొందరు శనివారం ఆటోలో మధిర వెళ్తున్నారు. తనికెళ్ల సమీపాన ఇంకో ఆటో యూ టర్న్ తీసుకునే క్రమంలో రెండు ఆటోలు ఢీకొన్నాయి. వీ.వీ.పాలెం నుంచి వస్తున్న ఆటో వైరా వైపు నుంచి వస్తున్న ద్విచక్రవాహనంపై పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వెంకటలక్ష్మి, హేమలత, సీహెచ్.లక్ష్మి, నరసింహారావు, సంధ్య, మానస, అరుణ, సుజాత, నాగేశ్వరరావుతో పాటు బైక్‌పై వస్తున్న తల్లాడ మండలం రంగాపురానికి చెందిన నాగార్జునరెడ్డి, సత్య గాయపడగా 108లో ఖమ్మం తరలించారు.

యువతి అదృశ్యంపై కేసు

చింతకాని: చింతకానికి చెందిన ఓ యువతి ఈనెల 7వ తేదీ నుంచి కానరాకుండా పోవడంతో ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఆమెకు కోదాడకు చెందిన ఓ యువకుడితో గత నెల 24న నిశ్చితార్థం జరిగింది. ఈమేరకు పెళ్లి కోసం ఇంట్లో దాచిన రూ.2.50 లక్షలు తీసుకుని యువతి వెళ్లిపోగా, ఎక్కడ వెతికినా ఆచూకీ లేకపోవడంతో ఆమె తండ్రి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామని ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

సోషల్ మీడియాలో పోస్ట్.. వ్యక్తిపై దాడి

ముగ్గురి పై కేసు నమోదు
ఒకరి రిమాండ్.. పరారీలో ఇద్దరు

కారేపల్లి: భూ వివాద విషయమై సామాజిక మాధ్యమాల్లో తమపై అసభ్యకరంగా పోస్టులు చేస్తున్నాడన్న నెపంతో ఉసిరికాయలపల్లికి చెందిన వెంకట్‌పై అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, వేరే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నాలుగురోజుల క్రితమే దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు చేయగా.. ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.రాజారాం తెలిపారు. ఈ మేరకు శనివారం భాగ్యనగర్ తండాకు చెందిన గుగులోత్ నారాయణను ఖమ్మం రిమాండ్‌కు తరలించగా, ఉసిరికాయలపల్లికి చెందిన బోడా సేట్‌రాం, బోడా సంజయ్‌లు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

పేదలకు అండగా కాంగ్రెస్

వేంసూరు: నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం మండలంలోని దుద్దెపూడి, కందుకూరు గ్రామాల్లో రూ.3కోట్లు ఎస్సీ స్లాబ్‌ప్లాన్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అన్ని వర్గాలకు అండగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయనంద్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండల అధ్యక్షులు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, రావి సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పరెడ్డి, కొప్పుల వెంకటేశ్వరరెడ్డి, బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, మందపాటి రాఘవరెడ్డి, నాయకులు అధికారులు పాల్గొన్నారు.


ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన..

సత్తుపల్లిరూరల్: సింగరేణి నిర్వాసిత గ్రామమైన సత్తుపల్లి మండలం కొమ్మేపల్లి కాలనీ ఆర్అండ్ఆర్ సెంటర్‌లో రూ. 19.66 లక్షలతో రామాలయం, రూ. 22.03 లక్షలతో మసీద్, రూ. 19.20 లక్షలతో చర్చిలను నిర్మించేందుకు శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టారం, సత్తుపల్లి పీఓలు ప్రహ్లాద్, నర్సింహారావు, మేనేజర్ రాజేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాస్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

నాగమణికి నివాళి..



నివాళులర్పిస్తున్న మాజీ జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ముదిగొండ: మేడేపల్లికి చెందిన మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి ఇటీవల మరణించడంతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, విజయబాబు, దయాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆమె చిత్రపటానికి శనివారం పూలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకట్‌గౌడ్, నాయకులు వెంకటప్రసాద్, వెంకన్న, సీతా టరామయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పరామర్శ..

కల్లూరురూరల్: మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు మాతృమూర్తి ఇటీవల మరణించగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన జెట్టి శంకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. నల్లగట్ల వెంకటేశ్వరరావు, బీరవెల్లి రవీయ్య, వీరప్ప మోహన్‌రావు, నర్సింహారావు కుటుంబ సభ్యులను సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ రఘు, బీఆర్ఎస్ నాయకులు కిరణ్, నరసింహారావు, శ్రీనివాసరావు, లేహం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం



మందులు పంపిణీ చేస్తున్న అన్వేష్

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి అన్వేష్ ఆధ్వర్యంలో పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధుల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. లేగదూడలకు నత్తల నివారణ మందులను తాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ.. వేసవిలో పాడి పశువుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన పశుగ్రాసాలను మేపినట్లయితే ఆరోగ్యంగా ఉండడంతో పాటు చూడి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది నాగేంద్రకుమార్, హరికృష్ణ, గోపాలమిత్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ర్యాంక్

కల్లూరు: హైదరాబాద్‌లో భారతీయ ప్రతిభ ఒలంపియాడ్ (మ్యాథ్స్)లో కల్లూరు సెంచరీ టెక్నో స్కూల్‌కు చెందిన ధర్మసోత్ మోక్షిత్ నాయక్‌కు రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ వచ్చింది. నిర్వాహకులు హైదరాబాద్‌లో మోక్షిత్‌కు అవార్డు అందించి సత్కరించారు. దీంతో విద్యార్థిని కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ బర్కతుల్లా, ఉపాధ్యాయులు అభినందించారు.

రాయల ఆశయాలు సాగించాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎన్డీ నాయకులు

కొణిజర్ల: ప్రతిఘటన ఉద్యమ రూపశిల్పి రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న ఆశయాలు కొనసాగించడానికి నేటి యువత కృషి చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీమ్, జిల్లా నాయకుడు గిరి అన్నారు. రవన్న 9వ వర్ధంతి సభ ఈ నెల 11న ఖమ్మం భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా.. శనివారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ కార్యకర్తలు పర్యటించి పోస్టర్లు ఆవిష్కరణ, ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిజర్లలో వారు మాట్లాడుతూ.. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించబడాలంటే వామపక్ష భావాలున్న పార్టీలన్నీ ఐక్యం కావాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయడం లేదన్నారు. రవన్న మార్గంలో నడుస్తూ ఆయన కర్తవ్యాన్ని పూర్తి చేయడానికి నేటి యువత కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ కిషన్, పఠాన్ ఖాసీమ్‌ఖాన్, ఆంగోత్ బాషా, ఉపేందర్, వెంకటేశ్వర్లు, దేవదానం, ఉదయ్ పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

జి. శ్రీనివాస్, ACM - 70754 60585 రమేష్, ACO-9059115968
ఖమ్మం ఎస్. ఉపేందర్ - 99591 24151 వైరా ఐ. రాందాస్ - 98898 81843
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642